- తుఫాన్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- దెబ్బతిన్న మినుము, మిరప, పొగాకు పంటలు
- సహాయక చర్యల్లో నిమగ్నమైన అధికార యంత్రాంగం

మిచాంగ్ బీభత్సం


ముప్పళ్లపాడు వద్ద పారుతున్న కొండవాగు


సీతారాంపురం వద్ద పారుతున్న దోమలేరు


ఊళ్లపాలెం ప్రాంతంలో పొలాల్లో వర్షం నీరు

కనిగిరి రూరల్: కనిగిరి ప్రాంతంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావం తీవ్రంగా చూపింది. వాగుల్లో, వంకల్లో నీరు చేరాయి. పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో నీళ్లు నిలబడటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఎక్కడ ఇబ్బందులు కల్గకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్నారు. ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వి రెవిన్యూ సిబ్బందితో ఉదయం నుంచే లోతట్టు గ్రామాల్లో ప్రమాదకర వాగులు, చెరువులను సందర్శించి తగు ముందస్తు చర్యలకు అధికారులకు సూచనలు ఇచ్చారు. కనిగిరి మండలం చిన అలవలపాడులో పెద్ద పెద్ద రెండు చిల్ల చెట్లు నేలకొరిగి విద్యుత్ వైర్లపై, గృహాలపై పడ్డాయి. దీంతో ఆర్డీఓ జాన్ ఇర్వి, ఫైర్, పోలీస్ సిబ్బంది అక్కడి వెళ్లి తక్షణ చర్యలు చేపట్టారు. అలాగే పట్టణంలోని కొత్తపేటలో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అదృష్టవశాత్తు ఎవరికి ప్రమాదం జరగలేదు. 20వ వార్డుల్లో కూలడానికి సిద్ధంగా ఉన్న భారీ చెట్లను తొలగించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, కమిషనర్ నారాయణరావు పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి తగు చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ డిపో ప్రాంతాల్లో చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యవేక్షణలో విద్యుత్ వైర్లపై కూలిన భారీ చెట్లను తొలగించి, తక్షణ చర్యలు చేపట్టారు. 10, 13వ వార్డుల్లోని ప్రధాన కొండ వాగులు పొంగి పొర్లడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. కొన్ని చోట్ల ఇళ్లల్లోకి నీళ్లు చేరాయి. మండలంలోని పునుగోడు, ఎన్ గొల్లపల్లి రిజర్వాయర్‌లలో కొంతమేర చేరినట్లు అధికారులు తెలిపారు. అలాగే మండలంలోని మాచవరంలో సూరసాని లక్ష్మీనర్సమ్మకు చెందిన పొగాకు బ్యార్ని కూలిపోయింది. సుమారు రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

120 హెక్టార్లలో వరికి దెబ్బ

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లో పలు పంటలు దెబ్బతిన్నాయి. ఆరుమండలాల్లో ప్రధానంగా వరి సుమారు 120 హెక్టార్లలో దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. జొన్న 15 హెక్టార్లలో దెబ్బతిన్నట్లు ఏడీఏ ఈ వెంకట రమణ వెల్లడించారు. కంది, మినుము, పొగాకు పంటలకు కూడా కొంతమేర నష్టం వాటిల్లిందని, అక్కడక్కడ కంది పొలాల్లోని మడుల్లో నీళ్లు నిలిచినట్లు చెప్పారు. బుధ, గురువారాల్లో సమగ్ర నివేదికలు వస్తాయని చెప్పారు. అలాగే కనిగిరి ఉద్యానశాఖ పరిధిలో కనిగిరి, హెచ్ఎం పాడు, వెలిగండ్ల, పొన్నలూరు మండలాల్లో ఎక్కువగా మిరప పైరు దెబ్బతింది. సుమారు 700 ఎకరాల్లో మిరప పంటల్లో నీళ్లు నిలిచాయి. దీంతో మిరపకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నట్లు ఉద్యాన శాఖాధికారి వెల్లడించారు. పండ్లతోటల్లో బొప్పాయికి కొంచెం దెబ్బతిందని, మిగతా పంటలకు ఎటువంటి నష్టం లేదని స్పష్టం చేశారు.

హనుమంతునిపాడు: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలు, గాలులకు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. సాగులో ఉన్న మిరప, పొగతోటల్లో నీరు నిలిచింది. వేములపాడులో చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. కొండారెడ్డిపల్లి, లింగారెడ్డిపల్లి, దాసరిపల్లి, హనుమంతునిపాడు, హాజీపురం, దొడ్డిచింతల, సీతారాంపురం, కూటాగుండ్ల, ముప్పళ్లపాడు, ఉమ్మనపల్లి గ్రామాల్లో సాగున్న పొగతోటలు, మిరపతోటల్లో నీరు నిలిచింది. దొడ్డిచింతల, గాయంవారిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. వర్షానికి మిరప, పొగాకు ఉరకెత్తి దెబ్బతింటాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్తంభాలు విరిగి పడడంతో పలు గ్రామాల్లో రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చెక్ డ్యాంలు, వంకలు, వాగుల్లో నీరు చేరింది. వర్షం ఇలానే కొనసాగితే మిరప, వరి, పొగాకు తోటలు దెబ్బతింటాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెలిగండ్ల: తుఫాన్ ప్రభావంతో మండలంలో సోమవారం నుంచి మంగళవారం వరకు ఎడతెరపిలేకుండా వర్షం కురిసింది. 74 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈదురుగాలులు, చలిగాలులు వీచాయి. గోకులంలో విద్యుత్ స్తంభం పడిపోయింది. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. మరపగుంట్ల, రామగోపాలపురంలో మిరపపంటలో వర్షం నీరు చేరింది. రామలింగాపురంలో పొగాకు నేలకొరిగింది. హుస్సేన్‌పురం, రామగోపాలపురం, మొగళ్లూరు తదితర గ్రామాల్లో కంది, మినుము, అలసంద పంటలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఏడీఏ ఏవీ రమణ, ఏఓ రంగకృష్ణ పంటలను పరిశీలించారు.

200 పైగా ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

పామూరు: మిచాంగ్ తుఫాన్‌తో మండలంలోని పలు గ్రామాల్లో వరి, శనగ, మినుము, జొన్న పంటలు దెబ్బతిన్నాయి. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను మంగళవారం వ్యవసాయాధికారి కంచం రాధ, వీఏఏలు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా తూర్పుకట్టకిందపల్లె, మోపాడు, లక్ష్మీనరసాపురం ప్రాంతాల్లో కోతదశలో ఉన్న వరిపైరు దెబ్బతింది. పామూరు, కంబాలదిన్నె, దూబగుంట్ల గ్రామాల పరిధిలో శనగ, మినుము, జొన్న పైర్లు ఇటీవలే సాగు చేయగా అవి నీట మునిగాయి. మినుములో కొన్ని చోట్ల పూత దశలో ఉండగా వర్షానికి పూతకు కొంతమేర నష్టం వాటిల్లింది. మోపాడు, పామూరు, వగ్గంపల్లె చెరువులను తహసీల్దార్ ఆవుల సురేష్, వీఆర్ఓ రఫీ పరిశీలించారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని పలుగ్రామాల్లో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వరి, శనగ, మినుము, జొన్న పంటలు దెబ్బతిన్నాయి. మంగళవారం తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని రేగులచలకతో పాటు ఆర్‌కే.పల్లి సచివాలయ పరిధిలోని రామాపురం, అగ్రహారం, అదే విధంగా పలుగ్రామాల్లో కోతదశలో ఉన్న వరిపైరు ఒరిపోయి నీటిలో తడిసి దెబ్బతింది. అదేవిధంగా ఇటీవల వేసిన మినుము, పూతదశలో ఉన్న మినుముకు కొంత నష్టం వాటిల్లగా ఇటీవల వేసిన శనగ నీటిలో మునిగింది. తుఫాన్ ప్రభావంతో విద్యుత్ సరఫరాలో పలుమార్లు అంతరాయం వాటిల్లుతోంది. చెన్నపునాయునిపల్లి చెరువుకు నీరుచేరి జలకళను సంతరించుకుంది. తుఫాన్ ప్రభావంపై తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, ఈఓపీఆర్‌డీ కె.సుందరరామయ్య సచివాలయాల సిబ్బందితో చర్చిస్తూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

పామూరు: తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు పామూరుతో పాటు వగ్గంపల్లె, ఇనిమెర్ల, బొట్లగూడూరు గ్రామాల్లో విద్యుత్ సరఫరాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. బొట్లగూడూరులో విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇనిమెర్ల సమీపంలో 167బీ పామూరు కందుకూరు జాతీయ రహదారిపైకి స్తంబాలు ఒరిగి ప్రమాదంగా ఉన్నాయి. ఏఈ జిలానీఏ నర్జీ అసిస్టెంట్లు యుద్ధ ప్రాంతిపదికన వాలిన స్తంభాలను ప్రొక్లెయిన్‌లతో సరిచేయడంతో పాటు, విద్యుత్ లైన్‌లపై ఉన్న చెట్లను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

సింగరాయకొండ(మర్రిపూడి): మిచాంగ్ తుఫాను ప్రభావంతో కొండపి నియోజకవర్గంలో మూడు రోజులుగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఎడతెరపి లేని జల్లులతోపాటు భారీగా ఈదురు గాలులు వీయడంతో జనజీవనం స్తంభించింది. సింగరాయకొండ మండలంలో 99.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పాకల పల్లెపాలెంలో సముద్రం సుమారు 50 అడుగుల మేర ముందుకు వచ్చింది. పాకల, ఊళ్లపాలెం సముద్రతీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో 30 మంది తలదాచుకున్నారు. వీరికి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తహసీల్దార్ సీహెచ్ ఉష తెలిపారు. తీరప్రాంతంలో భద్రతా చర్యలను సీఐ రంగనాథ్ పర్యవేక్షించారు. సంచార జాతులవారికి సింగరాయకొండ అఫ్టేట్స్ సంస్థ ప్రతినిధులు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. మూలగుంటపాడు పంచాయతీ వెంకటేశ్వరకాలనీ వద్ద భారీ మర్రిచెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవటంతో పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

జరుగుమల్లి: మిచాంగ్ తుఫాన్ కారణంగా జరుగుమల్లి మండలంలో 105.6 మి.మీ వర్షపాతం నమోదైంది. ఎద్దూరపాడులో దెబ్బతిన్న పంటలను ఏఓ డి.యుగంధరరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆర్బీకేల సిబ్బంది ద్వారా రైతులను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. నందనవనం గ్రామంలో పాడి జీవాల రైతులకు పశు సంవర్ధక శాఖ జేడీ బేబీరాణి అవగాహన కల్పించారు. తలవాపు, వ్యాధులు ప్రబలకుండా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. పశు సంవర్ధక శాఖ డీడీ రమేష్ బాబు, పశు వైద్యాదికారి ఎం.అరుణ, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కొండపి(జరుగుమల్లి): కొండపి మండలంలోని ఇలవర, కె.ఉప్పలపాడు గ్రామాల్లో శనగ, పొగాకు, కంది, మిరప పంటలను ఆత్మ పీడీ అన్నపూర్ణ మంగళవారం పరిశీలించారు. పొలాల్లో నీరు నిల్వ చేరితే ఉరకెత్తుతాయని, వెంటనే బయటకు పంపాలని రైతులకు చెప్పారు. డీఆర్‌సీ ఏఓ వెంకట శేషమ్మ, ఏఓ విజయ్ కుమార్, వీఏఏలు వెంట ఉన్నారు. కాగా కొండపి మండలంలో మంగళవారం 95 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

టంగుటూరు: మిచాంగ్ తుఫాను ప్రభావంతో టంగుటూరు మండలంలో 95.6 మి.మీ వర్షంపాతం నమోదైంది. ఆలకూరపాడు, టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పునారాస కేంద్రాల్లో 68 మందికి భోజనం, వసతి కల్పించారు. పునరావాస కేంద్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.సువర్ణమ్మ పర్యవేక్షించి నిర్వాసితులకు భోజనం వడ్డించారు. తీర ప్రాంత గ్రామాల్లో తహసీల్దార్ సంజీవరావు, ఎస్సై ఖాదర్‌బాషా పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. జయవరం ఎన్టీఆర్ కాలనీలో 40 ఎస్టీ కుటుంబాలు ఇబ్బంది పడుతున్నట్లు స్థానిక నాయకుడు మాల్యాద్రి తెలుపగా సర్పంచి మల్లవరపు పేరమ్మ కుటుంబ సభ్యులు కృష్ణారెడ్డి, అన్నెం తిరుపతరెడ్డి, భరత్‌రెడ్డి భోజనం సమకూర్చారు. మర్లపాడు, కొణిజేడు, ఎం.నిడమానూరు, పొందూరు, మల్లవరప్పాడు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను జేడీఏ శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఏఓ స్వర్ణలత, ఏఈఓ వెంకటేశ్వరు ఉన్నారు.

మర్రిపూడి: మిచాంగ్ తుఫాన్ ధాటికి మర్రిపూడి మండలంలో 25 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సన్నమూరు గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ కూలింది. విద్యుత్ శాఖ అధికారులు సరఫరాను పునరుద్ధరించారు. బొబ్బర్లు, కంది, మినుము తదితర పంటలు దెబ్బతిన్నాయి. మిరప తోటల్లో నిల్వ ఉన్న నీటిని బటయకు పంపేందుకు రైతులు శ్రమిస్తున్నారు.

పీసీపల్లి: తుఫాన్ ప్రభావంతో మండలంలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలతో రైతులు సాగు చేసిన మిర్చి, వరి, మినుము పంటలు నీటమునిగాయి. పీసీపల్లి, కమ్మవారిపల్లి, తలకొండపాడు, పెద్దన్నపల్లి, పెదయిర్లపాడు, గుంటుపల్లి గ్రామాల్లో మిర్చి, కంది, మినుము, వరి, పెదఅలవలపాడులో పచ్చిశనగ పైర్లలో వర్షం నీరు నిలిచింది.


దెబ్బతిన్న మిరప పైరు


పొన్నలూరు-ఉప్పలదిన్నె రహదరిపై ప్రవహిస్తున్న వర్షం నీరు


సింగరాయకొండ యూనియన్ బ్యాంకు వద్ద ట్రాన్స్‌ఫారం పడిపోయిన దృశ్యం

మిర్చి పంట చేతికొచ్చే దశలో నీట పాలైంది. వ్యవసాయాధికారి వెంకటస్వామి, ఉద్యానవన శాఖ ఏడీ కుసుమ పంటలను పరిశీలించారు. పలు ప్రాంతాల్లో చెట్లు రోడ్లపై పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెట్లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

పొన్నలూరు: తుఫాన్ ప్రభావంతో పొన్నలూరు నుంచి ఉప్పలదిన్నె వెళ్లే రహదారిలో మాగాణి పొలాల్లో వర్షం నీరు రోడ్డుపైకి పొర్లడంతో కాసేపు రాకపోకలు నిలిచాయి. కల్లూరివారిపాలెం సమీపంలో పాలేరు పొంగడంతో రాకపోకలు స్తంభించాయి. శింగరబొట్లపాలెం గ్రామంలో విద్యుత్ స్తంభం కూలింది. మంగళవారం 21 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో సహాయక చర్యలను తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీఓ కల్పన, ఎస్సై సాంబశివయ్య పర్యవేక్షించారు.


జయవరం ఎస్టీ కాలనీలో భోజనం పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


పీసీపల్లిలో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగిస్తున్న ఎంపీడీఓ


మర్రిపూడి వద్ద మిరప చేలల్లో నిలిచిన వర్షం నీరు


పొన్నలూరులో మిరప పంటలోకి చేరిన వర్షం నీరు


పాకల ఉన్నత పాఠశాలలో నిర్వాసితులతో మాట్లాడుతున్న సీఐ రంగనాథ్


కె.ఉప్పలపాడులో పొగ తోటలను పరిశీలిస్తున్న ఆత్మ పీడీ అన్నపూర్ణ


నందనవనం లో పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న జేడీ బేబీరాణి


ఎద్దూరపాడులో నీట మునిగిన మిరపను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి


సింగరాయకొండ: సంచార జాతులకు ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


సింగరాయకొండ వెంకటేశ్వరకాలనీ వద్ద భారీ మర్రిచెట్టును జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం.


జలకళను సంతరించుకున్న చెన్నపునాయునిపల్లె చెరువు


రేగులచలకలో నీట మునిగిన వరిపైరు


తూర్పు కట్టకిందపల్లెలో దెబ్బతిన్న వరిపైరు


పామూరులో దెబ్బతిన్న శనగపైరును పరిశీలిస్తున్న ఏవో రాధ


మోపాడు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ సురేష్


కనిగిరిలో సహాయక చర్యల్లో ఆర్డీఓ పి జాన్ ఇర్వీ, ఫైర్, పోలీస్, విద్యుత్ అధికారులు


సహాయ చర్యల్లో ఫైర్, పోలీస్ సిబ్బంది


కనిగిరిలో దెబ్బతిన్న పైర్లను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు


కనిగిరి మున్సిపాలిటీలో నెలకొరిగిన విద్యుత్ స్తంభాలు


వాగు ఉధృతిని పరిశీలిస్తున్న ఆర్డీఓ


లింగారెడ్డిపల్లిలో వర్షానికి నేలకు ఒరిగిన పొగ తోటలు


గాయంవారిపల్లిలో వర్షం గాలికి విరిగి ఇళ్ల మీద పడ్డ విద్యుత్ స్తంభాలు


తిమ్మారెడ్డిపల్లిలో విరిగి ఇళ్లమీద పడ్డ విద్యుత్ స్తంభం


మరపగుంట్లలో మిరపపంటలో చేరిన వర్షం నీరు


గోకులంలో పడిపోయిన విద్యుత్ స్థంభం

కులగణన, ఆడుదాం ఆంధ్రపై దృష్టి సారించండి

వెలిగండ్ల: ఆడుదాం ఆంధ్ర , కులగణన కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ టి. సుకుమార్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి చేపట్టనున్న కులగణనపై సర్వే చేసే వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులను సంసిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను సక్రమంగా, సకాలంలో అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు పాల్గొన్నారు.


వెలిగండ్లలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుకుమార్

దుప్పట్లు పంపిణీ

కందుకూరు: పట్టణంలోని సుందరయ్యనగర్ పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు వైఎస్సార్‌సీపీ నాయకులు దుప్పట్లు అందజేశారు. అలాగే బిస్కెట్స్, వారికి అవసరమైన ఇతర ఆహార పదార్థాలను అందించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ తుఫాన్ వల్ల ఇబ్బందులు పడుతున్న వారికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. పునరావాస కేంద్రంలో ఉన్న వారికి ఆహారం పంపిణీతో పాటు, దుప్పట్లు, లోతట్టు ప్రాంతాల పర్యటించి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మండల కన్వీనర్ గంగవరపు వెంకట్రావ్, సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, నాయకులు గణేశం గంగిరెడ్డి, రహీం, మహబూబ్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశం

పామూరు: కుల గణనపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో ఉదయం 11 గంటలకు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు తెలిపారు. సమావేశానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని సామాజిక వర్గాల నాయకులు, మండలస్థాయి అధికారులు, వీఆర్‌ఓలు, పీఎస్‌లు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు హాజరు కావాలని కోరారు.

నేడు కుల గణన సర్వేపై సమావేశం

పొన్నలూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు కుల గణన సర్వేపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, సర్వే అధికారులు, సచివాలయ నోడల్ అధికారులు, అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు తప్పక హాజరుకావాలని ఆమె కోరారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన


విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మంగళవారం పర్యటించారు. కనిగిరి కందుకూరు రహదారిలో రోడ్డు అడ్డంగా విద్యుత్ తీగలపై పడిన చెట్లను తక్షణ చర్యలుగా తొలగించారు. అలాగే రోడ్లపై పడిన విద్యుత్ స్తంభాలు, చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ప్రజలకు అసౌకర్యం లేకుండా చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుఫాన్ ధాటికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యగా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అధికార యంత్రాంగణ తక్షణ సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. తుఫాను తీరం దాటినప్పటికి మరో 24 గంటలు పాటు వాటి ప్రభావం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చైర్మన్ వెంట విద్యుత్ లైన్ ఇన్స్‌పెక్టర్ హరికృష్ణా, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.